# నీకూ నాకూ నడుమ

వారం వారం కథాప్రభ




చక్రవర్తి శుభలేఖ పంపించాడు. వాళ్లబ్బాయి పెళ్లి. ముందుగా రమ్మని ఓ కాగితం మీద రాసి అదే కవర్లో పెట్టాడు. దస్తూరి ఏమాత్రం మారలేదు. అక్షరాలే మాట్లాడుతున్నట్లుగా ఉంటాయి. చక్రవర్తి కళ్లూ అంతే. మాటల్లో కూడా చెప్పలేని భావాల్ని అవి పలుకగలవు.

ఆ రాత్రి శుభలేఖనీ, ఆ కాగితాన్నీ మావారు చూశారు. ఆ తర్వాత ఒక్క క్షణం మౌనంగా ఉండిపోయారు. నేనూ అంతే! చక్రవర్తి ప్రస్తావన వచ్చినప్పుడు మా మధ్య వాతావరణం ఎప్పుడూ అలాగే ఉంటుంది.

"వెళ్తున్నావా?"

"... ...."

"వెళ్లకుండా ఉండలేవనుకో. ఎప్పుడు బయల్దేరుతున్నావని అడుగు తున్నాను."

ఈ వయసులో మా సంభాషణ అలా సాగడం దురదృష్టమే. చక్రవర్తి అప్పుడప్పుడూ ఓ మాట అనేవాడు. అదిప్పుడు గుర్తొస్తోంది. మామధ్య అలాంటి సంభాషణ వచ్చినందుకు నేనేమీ ఫీలవ్వకపోవడానికి కారణం ఒక రకంగా ఆ మాటే. అవును మరి, వయసు శరీరానికి గానీ మనసుకి కాదు కదా?

"ఆ కాగితంలో మనిద్దర్నీ రమ్మని ఉంది, చదవలేదా? మనమ్మాయి పెళ్లికి చక్రవర్తి వచ్చాడు. వాళ్లబ్బాయి పెళ్లికి మనం వెళ్లకపోతే బాగుంటుందా?' ' అని అడిగాను.

"మనమ్మాయి పెళ్లికి అతనొక్కడే వచ్చాడు!" అదో రకమైన భావాన్ని మిళితం చేసి, "వాళ్లబ్బాయి పెళ్లికీ నువ్వొక్కర్తివే వెళ్లు!" అన్నారాయన.

ఒకరోజు ముందు బయల్దేరాను. ఆ ఇంటి గుమ్మం దగ్గర ఆటో దిగిన నన్ను ముందుగా చూసింది సుజాత - చక్రవర్తి భార్య. చాలాకాలం ఒకే వీథిలో ఉన్నవాళ్లం అన్న భావన కనిపించినా, ఆ భావాన్ని కమ్మేస్తూ మరో భావం కూడా కనిపించింది ఆ చూపులో.

చక్రవర్తి నాకేమవుతాడు? నా భర్తలోనూ, సుజాతలోనూ కనిపించే ఆ భావం ఏమిటి? ఈ రెండు ప్రశ్నలకూ సమాధానం నాకెప్పుడూ రాలేదు.

అప్పటికే వచ్చి ఉన్న బంధువులకు ఒకప్పుడు ఒకే ఊరిలో, ఒకే వీథిలో ఉండే వ్యక్తిగా పరిచయం చేసింది నన్ను సుజాత. ఆ బంధువుల్లో కొందరు నాకూ తెలుసు. వాళ్లతో మాట్లాడుతూ కూర్చున్నాను.

పెళ్లిపనుల మీద బయటకు వెళ్లాడట చక్రవర్తి. ఆ మధ్యాహ్నం

భోజనం, కాసేపు విశ్రాంతి కూడా అయ్యింది. సాయంత్రం నాలుగింటికి వచ్చిన చక్రవర్తి నేను కూర్చున్న ఆ గది కిటికీలోంచి కనిపిస్తున్నాడు. తిరిగి తిరిగి వచ్చాడేమో, చాలా అలిసిపోయినట్లు కనిపిస్తున్నాడు. కాళ్లూ చేతులూ కడుక్కుని, ముఖం తుడుచుకుంటూ నేనున్న గదిలోకే వచ్చాడు. ఎదురుగా కనిపించిన నన్ను ఆశ్చర్యంతో, నన్ను చూసిన ప్రతిసారీ కళ్లల్లో ప్రతిఫలించే వెలుగుతో చూశాడు.

'ఎప్పుడొచ్చారు? మీవారు రాలేదా? ముందుగా రమ్మంటే ఇవాళా రావడం?'


"అలిసిపోయి వచ్చావు. భోజనం కూడా చేయలేదు కదా! ముందు భోంచేసి, పెళ్లిపనులు చూడు. మనం తర్వాత మాట్లాడుకోవచ్చు!" నా ఎదురుగా కుర్చీలో కూర్చోబోతుంటే అన్నాను.

మొదట్నించీ నేను చక్రవర్తిని ఏకవచనంతో, నన్నతను 'మీరు' అని సంబోధించడం అలవాటే!

భోజనానికి వెళ్లి, పదినిమిషాల్లో చక్రవర్తి మళ్లీ వచ్చాడు. ఆకలి, అలసట కలగలిసిన నీరసభావం కాస్త తగ్గినట్టుగా కనిపిస్తున్నాడు. అంతకంటే ఏదో ఆనందపుఛాయ అతని ముఖంలో కొట్టొచ్చినట్టు కన్పిస్తూంది. వెంట కొడుకుని తీసుకొచ్చాడు.

"ఆంటీరా ... వసుంధర ఆంటీ! నువ్వు ఆంటీకి తెలుసు. నీకు పెద్దగా గుర్తుండి ఉండదు. ఆంటీ ఆశీస్సులు అందుకో!" అన్నాడు కొడుకుతో.

ఆ అబ్బాయి పేరు విజయ్ అని గుర్తుంది.



చిన్నప్పుడెప్పుడో చూశాను.

"నమస్తే ఆంటీ!" నా కాళ్లను చేత్తో తాకబోయాడు.

"అరె ... పర్వాలేదు!" అని విజయ్ భుజాల్ని పట్టుకుని "విష్ యూ హేపీ మేరీడ్ లైఫ్! గాడ్ బ్లెస్ యూ!" అన్నాను.

నా కళ్లలోకి ఆనందంగా చూస్తూ, "థాంక్యూ, ఆంటీ!" అన్నాడు.

"కిందటిసారి మీ అమ్మాయి పెళ్లిలో నేను మిమ్మల్ని కలిసినప్పుడు వీడు నిరుద్యోగి. ఇప్పుడో బాంకుఆఫీసరు!" కొడుకు గురించి చెప్తున్న చక్రవర్తి గొంతులో ఎంతో సంతృప్తి ఉంది.

"మీరు నా పెళ్లికి వచ్చినందుకు చాలా సంతోషిస్తున్నాను, ఆంటీ!"

చురుకైన చూపు, చక్కని ముఖవర్చస్సు, మెత్తని గొంతు ... ఈ కాలం అబ్బాయిలకు కాస్త భిన్నంగా ఉన్నాడు విజయ్. తెల్లని బట్టలు, పెళ్లి బొట్టు - పెళ్లి కళతో కళకళలాడుతున్నాడు.

అంతలో ఎవరో వచ్చారు చక్రవర్తి దగ్గరకు.

"చాలా పనులున్నాయి. వీడు కంపెనీ ఇస్తాడు మీకు!" అని వెళ్లాడు చక్రవర్తి.

"కూర్చోండి, ఆంటీ!"

"నువ్వూ కూర్చో!"

కూర్చున్నాక, "మా నాన్న అప్పుడప్పుడూ అంటూంటారండీ!" విజయే అన్నాడు.

"ఏమని?"

"స్త్రీ అంటే మీలా ఉండాలని."

"నీతో చెప్పారా?"

"కొన్ని సందర్భాల్లో ఇంట్లో అందరమూ ఉండగా అనేవారండీ!"

"మీ నాన్న అదో రకం. భావాల్ని గుండెలో దాచుకోలేరు!"

"అందుకే నాకు మాత్రం మా నాన్న అంటే ఇష్టమండి."

"నీకు మాత్రం అంటున్నావు, మిగతావాళ్లకి ఇష్టం ఉండదా?"

"మా అమ్మ, చెల్లాయి అదో రకం. ఏమాత్రం తెలియకుండానే ప్రతి మనిషిమీదా ఓ అభిప్రాయాన్ని క్షణాల్లో ఏర్పరచుకుంటారు. అంతా నెగిటివ్ థింకింగే!"

ఇంకా వివరంగా మాట్లాడాలని నాకనిపించినా, అనవసరమని, కుర్రాడి దగ్గర అటువంటి విషయాన్ని రాబట్టగూడదని ఊరుకున్నాను. మళ్లీ విజయే అన్నాడు.

**విషం**

జడ్జి : నీ భార్యని నువ్వే చంపావా?

ముద్దాయి : పొరపాటు, సార్!

నేను పాలలో విషం మాత్రమే

కలిపాను. ఆ పాలు ఆమె తాగేసింది.

**- ముద్దా రమణమూర్తి**

(ఎన్. సర్లపల్లి)

"నా పెళ్లి విషయంలో మా నాన్న చాలా శ్రద్ధ తీసుకున్నారండి!"

"ఎలా?"

"అదే, నా కాబోయే భార్యని ఎంపిక చేయడంలో."

చిన్నగా నవ్వాను నేను. "అంటే, నీకు కాబోయే భార్యని నువ్వు ఎంపిక చేసుకోలేదా?"

"ఏమాత్రం పరిచయం లేని అమ్మాయిని ఎంపిక చేసుకోవడం అంటే అందాన్ని దృష్టిలో పెట్టుకుని చూడ్డమే కదండీ! అంతవరకూ నాకు నచ్చింది. కానీ నాన్న చూసిన దృష్టి వేరు. ఆ విధంగా కూడా ఆ అమ్మాయి సెలెక్ట్ అయిందండీ!"

"ఏ దృష్టితో చూశారు మీ నాన్న?"

"నాకు తెలియలేదండీ, కానీ నాన్న మాటల్నిబట్టి నాన్న అనుకున్నట్టుగానే ఉందనిపించింది ఆ అమ్మాయి."

"ఏమిటో మీ నాన్న మాటలు?"

'నా పెళ్లి ప్రస్తావన ప్రారంభమైన తర్వాత నాన్న నాతో అనేవారు - 'నేనూ నీలాగే చదువుకున్నాను, అన్ని విషయాలూ బాగానే ఆలోచించేవాడిని. కానీ పెళ్లి జీవితంలో ఎంతో ముఖ్యమైనది అని నేనాలోచించలేకపోయాను. అందువల్ల మనసులో ఎప్పుడూ ఏదో 'ఖాళీ' అనే భావం నిండిపోయేది. నీ జీవితం మాత్రం అలా కాకూడదు. నీకు నచ్చిన అమ్మాయినే నువ్వు పెళ్లి చేసుకో. ఎందుకు నచ్చిందో నువ్వు చెప్పు, ఎందుకు ఆ అమ్మాయిని చేసుకోవాలో నేను చెప్తాను' అనేవారు. అదృష్టంకొద్దీ నాన్న 'ఒకే' అన్న అమ్మాయే నాకూ నచ్చడం జరిగింది.'

"నిన్ను చూడగానే అనుకున్నాను, విజయ్, నీ రూపం మీ అమ్మగారిది - మనసు మీ నాన్నది అని."

అంతలో విజయ్ చెల్లెలు ... "పెద్దమావయ్య పిలుస్తున్నాడు!" అంటూ వచ్చింది. విజయ్ చెల్లెల్ని పరిచయం చేశాడు.

"మధ్యాహ్నమే పరిచయం అయ్యారు లేరా, నువ్వు రా!" అని విజయ్‌ని తీసుకెళ్లిపోయింది.

సాయంత్రం ముఖం కడుక్కుని చీర మార్చుకునేసరికి సుజాత టిఫిన్ ప్లేటుతో వచ్చింది.

"ఎందుకండీ ఇప్పుడు టిఫిను, భోజనం చేసి ఇంకా మూడు గంటలు కూడా కాలేదు!"

"మొహమాట పడుతున్నారేమిటి వసుంధరగారూ! తీసుకోండి. అంత దూరం నుండి మా మీద అభిమానంతో వచ్చారు మీరు. మిమ్మల్ని సరిగా చూసుకోకపోతే మీ చక్రవర్తి నన్ను బతకనీయరు!" అంది నవ్వుతూ.

అర్థం చేసుకునే పరిచయం మా మధ్య లేకపోవడం వల్లనేమో ఆమె మాటలు అలా ఉన్నాయి. అవి నాకు అదోలా వినిపిస్తున్నాయి.

ఆమె నా ఎదురుగా కూర్చుంది. "ముహూర్తం రేపు రాత్రి తొమ్మిదింటికి కదండీ!" అన్నాను ఏం మాట్లాడాలో తోచక.

"అవునండీ. ఆ ఊరికి రేపు మధ్యాహ్నం బస్సులో వెళ్తాం మనం."

"మీ కోడలు ఎలా ఉంటుంది?"

"ఫొటో చూడలేదా మీరు?"

"లేదు."

"మావారుగానీ, మా అబ్బాయిగానీ చూపించి ఉంటారనుకున్నానే, ఉండండి, చూపిస్తాను!" అని లేచి బీరువా తాళం తీసి ఆల్బమ్ తీసుకొచ్చింది. ఆ ఆల్బమ్ చివర్లో ఉన్న ప్రదానం ఫొటోల్లో ఆ అమ్మాయిని చూశాను.

ఆ అమ్మాయి ముఖంలో చక్రవర్తికి నచ్చే మెత్తని స్వభావం మెరుపులాంటి చూపుతో తళుక్కుమనే నక్షత్రంలా ఉంది. అదే అన్నాను సుజాతతో.

"మావారి పట్టుదల వల్లే ఈ సంబంధం ఖాయం అయింది. లేకపోతే చాలా 'మంచి' సంబంధాలు వచ్చాయి. నా మాట ఆయన పడనిస్తేనా? అతనికి తోడు వాడూ అంతే. పోలికైతే నాదిగానీ, బుద్ధులు తండ్రివే వచ్చాయి వాడికి."

"పోన్లెండి, విజయ్‌కి నచ్చిన అమ్మాయి దొరికింది. అదే సంతోషం!" అన్నాను.

"అవున్లెండి, పెళ్లొకచోట, మనసొకచోట ఉండేకంటే ఇదే నయంలెండి!"

నేనేమీ మాట్లాడలేదు.

"మీవారు, అబ్బాయి బాగున్నారా? అల్లుడు, అమ్మాయి విజయవాడలో కదూ ఉండేది? వాళ్లు బాగున్నారా?" సుజాతే అంది.

"బాగానే ఉన్నారు."

"మీవారు కూడా వస్తే బాగుండేది."

"ఆయనకు ఖాళీ లేక రాలేకపోయారు."

"ఆయన సంగతి నాకు తెలుసుగా! అదే, బిజీ ఉద్యోగం. ఖాళీ ఉండదులెండి. మీరూ రాకపోతే మావారు చాలా ఇదైపోయేవారు. మీరొచ్చి మమ్మల్ని సంతోషపరిచారు. టిఫిన్ చేస్తూండండి, వస్తాను!" అని లేచింది సుజాత.

"నన్నూ బంధువులాగే చూస్తున్నారు. ఏమైనా పనులుంటే చెప్పండి, చేస్తాను!" అని అన్నాను.

"చేయడానికి చాలామంది ఉన్నారండీ! మీరు మా స్పెషల్ గెస్ట్!"

బీరువా తాళం వేసి వెళ్లిపోయింది సుజాత. టిఫిన్ తింటూ ఆల్బమ్‌ని మొదటినుండీ తిరగేయసాగాను. ఆల్బమ్‌నిండా ఫొటోలున్నాయి. ఫొటోలు ఎక్కువై అక్కడక్కడా విడిగా కూడా ఉన్నాయి. మధ్యలో మాత్రం ఓ లీఫ్ ఖాళీగా ఉంది. విడిగా అన్ని ఫొటోలు ఉండగా ఆ లీఫ్ ఖాళీగా ఎందుకుంది అని అనిపించి, మళ్లీ ఆ ఖాళీ లీఫ్‌ని తీసి చూశాను. అందులో తెల్లని డ్రాయింగ్ షీట్ ముక్క పెట్టి ఉంది. దాని వెనుక రంగుల్తో ఏదో వేసినట్లుగా అనిపించి మెల్లగా ఆ డ్రాయింగ్ షీట్‌ని తిప్పి చూశాను.

అటువైపు - లైట్ షేడ్‌లో వేసిన హృదయాకారం. దాని మధ్యలో 'గ్లోబ్' వేసి ఉంది. అది చాన్నాళ్లక్రితం వేసినట్లుంది. నాకేమీ అర్థంకాక దాన్ని లీఫ్‌లో పెట్టబోయేంతలో నాకేదో స్ఫురించింది. పరిశీలనగా చూశాను మళ్లీ.

హృదయం ... మధ్యలో గ్లోబ్. హృదయం .... మధ్యలో గ్లోబ్ ...!

ఆ హృదయం విజయ్‌దైతే ... గ్లోబ్ .... కాదు, కాదు. ఆ హృదయం ఒకవేళ చక్రవర్తిదైతే .... మధ్యలో గ్లోబ్ ... గ్లోబ్... భూగోళం .... భూదేవి ... మరో పేరు ... వసుంధర! నేను ... నాలో నేను అలా విశ్లేషించుకున్నాను.

అప్పుడు గుర్తొచ్చింది - చక్రవర్తికి పత్రికల్లో బొమ్మలు, కథానికలు, కవితలూ రాసే అలవాటుందని. ఇప్పటికీ అప్పుడప్పుడూ రాస్తూంటాడు. చిన్న కథానికలైనా, చిన్న కవితలైనా అవి మనసుకి తాకుతాయి. చాలా తక్కువ రాసినా చక్రవర్తికి మంచి పేరే ఉంది.

ఈ మధ్య రాస్తున్నట్టుగా లేదు. అవును మరి, సంసారం, బాధ్యతలు ఎక్కడ రాయనిస్తాయి? ఓ నిముషం ఆ బొమ్మ వైపే చూసి మళ్లీ దాన్ని తిప్పి పెట్టేశాను ఆ లీఫ్‌లో.

కుర్చీకి తల ఆన్చి తిరుగుతున్న ఫాను వైపు చూస్తుంటే నా కంటికి ఆ బొమ్మే కనిపిస్తోంది. అప్పుడు గుర్తొచ్చాయి నాకు, చక్రవర్తి ఈ ఊరు వచ్చేటప్పుడు అన్న మాటలు.

"అది నాకు మీరు పెట్టిన పరీక్షో మరేమో గానీ, కొన్ని సందర్భాల్లో మీరు నన్ను అడిగిన ప్రశ్నలకు నేను చెప్పిన సమాధానాలు నా పట్ల మీకు ఎటువంటి అభిప్రాయం కలిగించాయో మాత్రం నేనూహించగలను. స్నేహానికి, అభిమానానికి అతీతమైన భావనతో మీ రెప్పుడూ నా గుండెలో ఉంటారు. నా మీద కూడా మీకు అలాంటి భావనే ఉందని నేననుకుంటున్నాను. ఎందుకంటే నా చెంపమీద కొట్టిన మీరు నా మనసు మీదెప్పుడూ కొట్టలేదు. ఆ భావనకో పేరు పెట్టుకోలేకపోయినా నా గుండె చేసే చప్పుడులో ఎప్పుడూ మీ పేరుని గుర్తు చేసుకుంటాను, వసుంధరా!"

గతం మెట్లమీద నుండి జారి పడిపోయేదాన్నే, ఎవరో ఆ గదిలోకి వచ్చి ఏవో సామాన్లు పట్టుకెళ్తున్న అలికిడి అవ్వకపోయి ఉంటే.

ఆ రాత్రి భోజనాలయ్యేసరికి చాలా టైమైంది. నేనైతే వర్తమానంలో ఉన్నాను గానీ, నా మనసు మాత్రం నెమ్మదినెమ్మదిగా వెనక్కి నడుస్తుండడంతో గతం - మెదడు తెరమీద అంతశ్చక్షువు అంగలార్చుకుని చూడగలిగే సజీవ చిత్రం! అందుకు సమయం, వాతావరణం తోడైతే స్పందింపజేసిన సన్నివేశాలు భౌతికంగానే దర్శనమిస్తాయి.

❊ ❊ ❊

"కథ ఎలా ఉంది?" అచ్చయిన తన కథ చదవమని నాకిచ్చిన మర్నాడు అడిగాడు చక్రవర్తి.

"నువ్వు రాశావు కాబట్టి అనడం లేదు. కథ బాగుంది కాబట్టి అంటున్నాను. మనసు పెట్టి రాసిన కథలా ఉంది. 'గుండె లోయలో' అన్న పేరు బాగుంది. ముగింపుని ఒప్పించడానికి చేసిన ప్రయత్నం సఫలం అయింది గానీ కథలో సమాజం ఎక్కడుంది? ఉంటే, ఆ ముగింపు సమాజానికి మింగుడుపడుతుందా? నన్ను దృష్టిలో పెట్టుకుని రాశావని మన గురించి ఏ మాత్రం తెలిసినవారికైనా తెలిసిపోతుంది, చక్రా! అందుకు భయపడి చెప్పడం కాదు గానీ, అన్నింటినీ కథలుగా రాసేస్తే నీ గుండెలో ఏదీ మిగుల్చుకోలేవేమో ఆలోచించు!"

అప్పటికి నాకు చక్రవర్తి చాలా ఏళ్లుగా తెలుసు. కానీ మా పరిచయం మాత్రం రెండేళ్లే. మా వీథిలో ఉండే కుర్రాడిగానే నాకు తెలిసిన చక్రవర్తి ఫొటోని ఓ పత్రికలో చూసిన తర్వాత, కావాలని పిలిచి అభినందించిన తర్వాత, అప్పుడప్పుడూ మా ఇంటికి రావడం మొదలుపెట్టిన తర్వాత, మేమిద్దరం మనసులో మాటల్ని చెప్పుకోవడం మొదలుపెట్టిన తర్వాత ... నాకు పూర్తిగా దగ్గరవాడయ్యాడు.

మగవాడు కాబట్టి, మా వీథిలో 'ఓ మంచి కుర్రాడు'గా అందరూ అనుకోబట్టి, ఒకేచోట ఉండి పెరిగి పెద్దవాడైన వాడు కాబట్టి, చక్రవర్తి అందరికీ 'తమ కళ్లముందు కుర్రాడి' గానే కనిపిస్తాడు కాబట్టి, అతనికంటే చాలా ముందు నాకు పెళ్లై - ఇద్దరు పిల్లల తల్లిని కూడా అయిపోయాను కాబట్టి, ఎవరైనా నన్ను చక్రవర్తి కంటే పెద్దదానిగానే అనుకుంటారు గానీ ,... నిజానికి చక్రవర్తే ఓ సంవత్సరం పెద్దవాడు. ఆ విషయం ఒకసారి పుట్టిన తేదీల ప్రస్తావన వచ్చినప్పుడు తెలిసింది.

మా ఇంటికి తరచుగా రావడం చక్రవర్తికి అలవాటైపోయింది అన్నది ఎంత నిజమో, చక్రవర్తి వస్తే బాగుండును అని అనుకోవడం నాకూ అలవాటైపోవడం అంతే నిజం!

కలిసినప్పుడల్లా సినిమాలూ, కాకరకాయలూ లాంటివి మా మధ్య ఎంతమాత్రమూ దొర్లేవి కావు. సమాజమూ, అందులో స్త్రీ పురుష పాత్రలు, అణగదొక్కబడిన స్త్రీలు, పురుషాహంకారంలాంటి విషయాల్నే వేం మాట్లాడు కొనేవాళ్లం. క్రమక్రమంగా మా గురించి మాట్లాడుకోవడం మొదలైంది. జీవితంలో జరిగిన సంఘటనలు, అనాలోచితంగా జీవితంలో జరిగిన పొరపాట్లు. అందువల్ల ఇప్పుడు అనుభవిస్తున్న మానసిక అసంతృప్తి ... లాంటివి కూడా మాట్లాడుకునేవాళ్లం.


అప్పుడప్పుడూ నా గురించీ చెప్పడం జరిగింది.


... భర్త అంటే ఎవరో అర్థం చేసుకోలేని వయసులో నా పెళ్లి అయ్యిందనీ, శారీరక కలయికలోని ఆనందం అంటే ఏమిటో తెలియకముందే నేను ఇద్దరు పిల్లలకు తల్లినైపోయాననీ, భార్య అంటే నా భర్త చెప్పే స్వార్థపూరితమైన అర్థాన్నీ, ఆడదాన్ని హాయినిచ్చే 'మాంసంముద్ద'గా అభివర్ణించే అతని మనస్తత్వాన్నీ, మానసికంగా నేనెదగడం గమనించిన అతనిలో ఆవిర్భవించిన అంతులేని కోపాగ్నినీ, ఎదుగుదలను ఆశించి తీర్చిదిద్దుకున్న అందాన్ని, అతిశయాన్ని, అభిమానాన్ని తట్టుకోలేక ప్రయోగించే పదజాలాన్నీ, పుస్తకజ్ఞానంతో, సమాజ పరిశీలనతో, విషయవిశ్లేషణలతో ఎదుగుతున్న నా మనసుకు సరిపడని అతని బలహీనమైన మానసికస్థితినీ, తద్వారా పెరుగుతూ వస్తున్న అసంతృప్తిలాంటి భావాన్ని ... అలా అన్నింటినీ అప్పుడప్పుడూ చెప్పాను చక్రవర్తికి.

.... చాలామందికంటే ఎక్కువే చదువుకున్నా, చక్కని ఉద్యోగమే చేస్తున్నా, సమాజంలో బాగానే తిరిగినా, కాస్తయినా పరిశీలనాదృష్టి ఉన్నా, జీవితంలా బాగా ఆలోచించాల్సిన విషయమైనా - అనాలోచితంగా, హడావుడిగా తను చేసుకున్న పెళ్లి వైనాన్ని, అప్పటి తన తెలివితక్కువతనాన్ని, హృదయం - మనసు అనేవి ఉన్నాయని తన భార్యకు తెలియవన్న విషయాన్ని, యాంత్రికంగా కాలాన్ని త్రోసుకువెళ్లే ఆమె తత్వాన్ని, సగటు ఆడదానికంటే తక్కువగానే ఆలోచించగలిగే ఆమె స్థాయినీ, జీవితంతోపాటూ ఆలోచనల్ని కూడా వంచుకోవాలని తెలియనితనాన్నీ ... వాటన్నింటివల్లా తనలో చాన్నాళ్లుగా ఎదుగుతున్న భావం పేరు అసంతృప్తి అనీ ... అలా మనసులో ఉన్న అన్నింటినీ చక్రవర్తి నాతో చెప్పాడు అప్పుడప్పుడూ.

అంతేకాదు - మెత్తని స్వభావం, చురుకైన చూపు, పొందిక, ఒద్దిక ... ఇవన్నీ నాలో తనను ఆకర్షించిన అంశాలనీ ... మాట్లాడే తీరు, గలగలలాడే నా నవ్వు, చీర సాదాదే అయినా దాన్ని కట్టే తీరు, ఎప్పుడూ స్ఫటికంలా కనిపించగలిగే నా నేర్పు ఇవన్నీ తననాకర్షించిన అంశాలకు తుదిమెరుగులనీ ... నన్ను చూస్తాంటే మనసుకేదో అతిముఖ్యంగా అవసరమైన సేద ఏదో దొరుకుతుందనీ కూడా చెప్పాడు.

Ⓟ ముగింపు వచ్చేవారం




నీకూ నాకూ నడుమ
కోరుకొండ
సత్యానంద్
వారం
వారం
కథాప్రభ
CHANDRA

**కిందటి సంచిక తరువాయి**

**మనసు విప్పి మాట్లాడుకుంటున్నాం అనుకున్నాను గానీ, నా మాటలకు, నా సాన్నిహిత్యానికి అతనెంతగా స్పందిస్తున్నదీ, ఎంత ఎక్కువగా ఆలోచిస్తున్నదీ నేను చాన్నాళ్ల తర్వాతగానీ గమనించలేకపోయాను.**

**అలాంటి సమయంలోనే అతను రాశాడు 'గుండె లోయలో ...'. తర్వాత అలాంటివే మరో రెండు కథలు రాసినప్పుడు ...**

"అలాంటి భావనలోనే ఉండిపోతున్నావు. అందుకే ఈ మధ్య అన్నీ అలాంటి కథలు రాస్తున్నావు. ఇంక అలాంటివి మానేసి వేరే ఆలోచనలతో రాయి!" అని చెప్పాను. కథలైతే అలాంటివి రాయడం మానేశాడు గానీ మాటలు మాత్రం కొత్తగా మాట్లాడ్డం మొదలుపెట్టాడు. చక్రవర్తి ఉపయోగించే పదాలు, ఆ పదాల్ని పలికే తీరు, ఆ గొంతులోని మెత్తదనం, కళ్లల్లో కనిపించే అదోరకమైన భావం ...వాటిని ఎవరు గమనించినా నాలాగే మౌనంగా ఉండడం తప్ప ఏమీ అనలేరేమో!

"ఒక్క నిముషం మీతో మాట్లాడితే చాలు, ఆ ఒక్క నిమిషమే ఇరవై నాలుగు గంటల కాలంలో నాలో నిద్రాణమై ఉన్న అన్ని స్పందనలకూ చేతననిస్తుంది వసుంధరా! అందుకే మీతో రోజుకొక్కసారైనా మాట్లాడకుండా ఉండలేను!" అన్నాడోసారి.

అతనిలోని భావుకతకు అభిమానం తోడైనదంతే అనుకున్నాను గానీ, నా ప్రతికలయికా అతనికి నాపైఉన్న అభిమానాన్ని వెల్లువగా మారుస్తుందని అనుకోలేకపోయాను.

ఇంతలో - ఒళ్లంతా కళ్లే ఉన్న సమాజం రెప్పలార్పకుండా మా వైపే చూడ్డం మొదలుపెట్టింది. చక్రవర్తి మా ఇంటికి వస్తుంటే అది బుగ్గలు నొక్కుకున్నా, నాపై నిఘా వేసినా ... తప్పు చేయనప్పుడు ఉలిక్కిపడడం తప్పు చేయడంకంటే తప్పుడు పని అని చక్రవర్తి రాకకు నేను అభ్యంతరం చెప్పలేదు.

"నిన్న మొన్నటివరకూ చిన్నపిల్లలుగా ఉండే మనకు పుట్టిన పిల్లలు అప్పుడే పెద్దవాళ్లైపోతున్నారు. నడుస్తూ కాలం మనకిస్తున్న ఈ వయసు శరీరానికే గానీ మనసుకూ, ప్రేమకూ కాదు కదండీ! శరీరాలకు వేరెవరితోనో పెళ్లిళ్లయిపోయినా, ఇష్టపడిన రెండు మనసులు మానసికంగా కలవడం తప్పంటారా వసుంధరా?" అన్నాడోరోజు చక్రవర్తి.

సూటిగా చెప్పకపోయినా అసలైన భావాన్ని కొద్దిగానైనా అర్థం చేసుకోలేని అర్భకురాల్ని కాను నేను. అందుకే ఆ రోజు నేనూ మాట్లాడే పద్ధతి మార్చాను.

"చక్రవర్తీ! మనమధ్య ఉన్నదేమిటో నువ్వు సరిగా చెప్పగలవా?" నాకూ అర్థం కాని విషయాన్నే చక్రవర్తినీ అడిగాను.

"చెప్పలేను."

"పోనీ నేనే కొన్ని చెప్తాను. వాటిలో ఏది సరైనదో చెప్తావా?"

"చెప్పండి."

"స్నేహం."

"కాదు, దానికంటే పై స్థాయిది."

"ప్రేమ."

'అలాంటిదే, కానీ దానికంటే అతీతమైనది.'

"కోరిక."

"వసుంధరా! మీకేమైనా మతి పోయిందా?"

అప్పుడతని కంఠంలో తొణికి సలాడిన భావానికి నిజంగా నేను చలించిపోయాను. రెప్పలార్పకుండా నావైపే చూస్తుంటే, స్నేహాన్ని మించినది, ప్రేమకంటే అతీతమైనదీ అన్న తర్వాత కూడా 'కోరిక' అన్న పదాన్ని ఎలా ఉపయోగించగలిగారండీ? అని అతని కళ్లు అడుగుతున్నట్లనిపించింది.

అంతలోనే అతని కళ్లు సజలాలైనాయి. లేచి వెళ్లిపోబోతుంటే, "సారీ, చక్రా!" అని మాత్రం అనగలిగాను. వెళ్లిపోయేవాడల్లా ఆగి, 'ఇట్సాల్ రైట్! మీరు నన్ను పరీక్షించదలచి అలా మాట్లాడినట్లయితే గెలిచానని నేను గర్వపడతాను. కానీ నా పట్ల ఏదైనా అలాంటి భావం మీలో ఉంటే వసుంధరా, దాన్ని మాత్రం నేను భరించలేనండీ!' అని వెళ్లిపోయాడు.

ఇకరాడేమో అనుకున్నాను. కానీ చక్రవర్తి మర్నాడు మామూలుగానే వచ్చాడు. మామూలుగానే మాట్లాడాడు.

కానీ -

ఆ రాత్రి మావారు సూటిగా మాట్లాడారు. ఆ మాటల్లో నాకూ, చక్రవర్తికీ నోటితో చెప్పలేని సంబంధం ఉండి ఉండవచ్చునని తననుకున్నా అనుకోకపోయినా బయట సమాజం అనుకుంటుందనీ, చక్రవర్తితో పరిచయం మానుకోమనీ, ఇంటికి రావద్దని చెప్పమనీ అన్నారు.

"పూర్తిగా తెలుసుకోకుండానే సమాజం అనేక రకాలుగా అంటుంది. అలాంటి సమాజానికి ఎదురు నిలబడి .... 'ఇన్నాళ్లుగా కాపురం చేస్తున్న నాకు నా భార్య శరీరంలోని అణువణువే కాదు, మనసులోని ప్రతి రేణువూ తెలుసు' అని అరచి చెప్పాలండీ నిజమైన భర్త!" అన్నాను.

ఆవేశంలో అలా అన్నాను గానీ దాన్ని అర్థం చేసుకునే భర్త కాదని తెలియక కాదు. అతనూ పిచ్చిపిచ్చిగా మాట్లాడారు. మళ్లీ చక్రవర్తి ఇంటికి వస్తే ఒప్పుకోనని అన్నారు.

"వస్తాడు. చక్రవర్తిని రావద్దని నేను చెప్పలేను. మామధ్య ఎటువంటి అభ్యంతరకరమైన సన్నివేశమైనా మీ కళ్లకు కనిపిస్తే అప్పుడు నా చెంప పగల గొట్టండి! మమ్మల్ని రోడ్డుమీద నిలబెట్టండి!" ఆవేశంలో ఊగిపోతూ అన్నాను నేను.

"వాడు నీకేమవుతాడని ఈ ఇంటి గడప తొక్కుతాడు? నీ భర్తగా ఇదే చెప్పడం, వాడు రావడానికి వీల్లేదు!" శాసిస్తున్నట్లుగా అన్నారాయన.

"మీరు నా శరీరానికి భర్త!" పొంగుతున్న ఆవేశాన్ని దిగమింగుతూ, కట్టలు తెంచుకుని వస్తున్న ఉద్రేకాన్ని అతికష్టంమీద అదుపులోకి తెచ్చుకుంటూ ... "చక్రవర్తి నా మనసుకి సంబంధించిన మనిషి. అతని గురించి మీరేమీ మాట్లాడకండి. పవిత్రతకి పాపాన్ని ఆపాదించకండి!" చూపుడు వేలిని అతని వైపు చూపిస్తూ అన్నాను.

నా ఉద్రేకానికి ఆశ్చర్యపోయో, నా గొంతులోని తీవ్రతకు విస్తుపోయో, నా మాటల్లోని నిజానికి, నిజాయితీకి, నిష్కర్షకు ఆగిపోయో, తన ప్రవర్తనకు సిగ్గుపడో...మరేవో, ఆ తర్వాత మాట్లాడలేదనుకున్నాను.

కానీ ఆ మర్నాడు... "వసుంధరా, మనకు పెళ్లై చాన్నాళ్లయింది. పిల్లలు కూడా పెద్దవాళ్లవుతున్నారు. అయినా నీ ప్రవర్తన నీ పరిస్థితికి తగ్గట్టుగా లేదు. నీతో శాశ్వతంగా సంబంధాలు తెంచుకోవాలని ఉన్నా నీ భవిష్యత్తు గురించి ఆలోచించి కాదు, ఈ సంఘంలో నా ప్రతిష్ఠను దృష్టిలో పెట్టుకుని ఊరుకున్నాను. నిన్ను కంట్రోల్ చేయాలనే ఉద్దేశంతోనే నేను ప్రవర్తిస్తే అదేమీ పెద్ద కష్టం కాదు. కాని నువ్వేం చేసినా నా ప్రతిష్ఠ దెబ్బ తిననంతవరకూ నిన్నేమీ అనదలుచుకోలేదు!" అన్నారు.

ఆమాటల్తో అతను నిజంగానే నా శరీరానికి, ఈ సంఘం దృష్టికీ మాత్రమే భర్త అని నిరూపించుకున్నారు. నేనింకేమీ మాట్లాడే అవసరం లేదని నేనూ ఏమీ అనలేదు. విషయం తెలియని చక్రవర్తి ఎప్పటిలా వస్తున్నాడు. ఓ సారి మాటల్లో నేనే చెప్పాను. జరిగిన సంఘటనని. చక్రవర్తి ఏమీ అనలేదు, కానీ ఏదో ఆలోచిస్తూ ఉండిపోయాడు.

"ఏమిటాలోచిస్తున్నావు?' అని అడిగాను.

"ఏమీలేదండి..." అని మాత్రం అన్నాడు. ఆ తర్వాత వెళ్లిపోయాడు. వెళ్లిపోయినవాడు ఓ వారం వరకూ రాలేదు. కనిపించలేదుకూడా! నేను చాలా వెలితి ఫీలయ్యాను. ఏమీతోచేదికాదు. పిచ్చెత్తినట్లు ఉండేది.

అది ఆందోళనో, ఆవేదనో మరేమో... చక్రవర్తి

# అణుభౌతిక శాస్త్రంలో తెలుగువెలుగు



అణుభౌతిక శాస్త్రపరిశోధన రంగంలో ఒక తెలుగు వాడు కొత్తద్వారాలు తెరిచాడు. ఆ ప్రతిభావంతుడు జోధ్‌పూర్‌లోని డిఫెన్స్ లాబరేటరీలో డిప్యూటీ డైరెక్టర్‌గా పనిచేస్తున్న డాక్టర్ ఎమ్.ఎ. పద్మనాభరావు.

అణుధార్మిక ఐసోటోపులు లేదా అణువులనుండి ఎక్స్‌రేలతోపాటు కాంతిప్రసారంకూడా జరుగుతోందని ఆయన కనుగొన్నారు. అణుకేంద్రం (న్యూక్లియస్) నుండి ఆల్ఫా, బీటా, గామా కిరణాలతోపాటుకూడా కాంతిప్రసారం జరుగుతోందని ఆయన కనుగొన్నారు. దాదాపు వంద ఏళ్లక్రితమే అణుధార్మికతను, ఎక్స్‌రేలను కనుగొన్నా, వాటితోపాటు కాంతిప్రసారం జరుగుతోందనే విషయాన్ని ఇంతవరకూ ఎవరూ కనిపెట్టలేదని డాక్టర్ రావు అన్నారు. అణువులోని ఎలక్ట్రాన్లకక్ష్యలో చార్జి అయివున్న శూన్యంనుండి అయనీకృత ఎక్స్ కిరణాలు, న్యూక్లియర్ రేడియేషన్ ప్రయాణించేటప్పుడు అవి కొంతశక్తిని కోల్పోతాయని, ఆ కోల్పోయేశక్తి ఎలక్ట్రాన్‌ను ప్రచలితం చేస్తుందని, తద్వారా ఫ్లోరెసెంట్ కాంతి ప్రసారం జరుగుతుందని డాక్టర్ రావు వివరించారు. డాక్టర్ రావు పరిశోధన పత్రాన్ని అధ్యయనంచేసిన ఒక అమెరికన్ పరిశోధకుడు అణుధార్మిక, ఎక్స్ కిరణాలతోపాటు కాంతిప్రసారం జరుగుతోందని నిర్ధారించారు.

అణుభౌతిక శాస్త్రరంగంలో తెలుగువాడైన డాక్టర్ ఎమ్.ఎ. పద్మనాభరావు చేసిన ఈ పరిశోధన ఆ శాస్త్రవిభాగంలో ఎన్నో చర్చలకు, నూతన పరిశోధనలకు బాటలు వేస్తుందని జోధ్‌పూర్ డిఫెన్స్ లాబరేటరీ ప్రచురించిన 'టెక్నికల్ రిపోర్ట్'లో భావిస్తున్నారు.

కనిపించని ఆ వారం రోజులూ నా మనసు నన్ను నిలబడనీయలేదు, కుదిపేసింది!

వారం తర్వాత వచ్చాడు. చక్రవర్తిని చూసి వారం రోజులవ్వడం వలనో మరేమో మనిషిలో మార్పు కనిపించింది. ముఖంలో అంతకు ముందు లేని భావమేదో కనిపించింది.

"ఇన్నాళ్లూ ఎక్కడికి వెళ్లిపోయావు?" అడిగాను చక్రవర్తిని. చక్రవర్తి చిన్నగా నవ్వాడు.

"అడిగేది నిన్నే. ఆ నవ్వేమిటి?"

"నవ్వుకాకపోతే మరేమిటండీ? వారం రోజులు కనిపించకపోతే మీరెందుకంత ఆత్రుత పడుతున్నారో అర్థంకాక నవ్వొస్తుంది."

నేనేమీ మాట్లాడలేదు. మళ్లీ చక్రవర్తే అడిగాడు "వసుంధరా, నేను కనిపించని ఈవారం రోజులూ మీకేమనిపించింది?"

"బోరు కొట్టింది"

"అంతేనా, ఇంకేమీ అనిపించలేదా?"

"ఏమిటా ప్రశ్నలు, ఎక్కడికి వెళ్లావు అని అడుగుతుంటే?"'

"మీకు తెలుసుగా, రిటైరయ్యాక మా నాన్న గారు, అమ్మ మా సొంత ఊరు వెళ్లిపోయారని, వాళ్లని చూడ్డానికి వెళ్లాను."

"వెళ్తే వెళ్లావు. గానీ నాకు చెప్పకుండా వెళ్లిపోయావేం?"

"మీకు చెప్పే వెళ్లాలా?"

"...నువ్వడిగే ప్రశ్నకు నేను సమాధానం చెప్పలేను. పోనీ నువ్వైనా చెప్పలే వనే అనుకుంటున్నాను. పేరు తెలియని బంధం ఏదో మన మధ్య ఏర్పడిపోయింది చక్రా! అది ఎంత బలమైనదో ఆ రోజు సంఘటనలో నేను నా భర్తతో మాట్లాడిన మాటలే చెప్తాయి. అవునా?"

నా కళ్లలోకి చూస్తూ తల పంకించాడు చక్రవర్తి. ఒక్క నిముషం మా మధ్య మాటలు దొరలలేదు గానీ ఏదో చెప్పాల నుకుంటున్నట్లుగా కనిపించాడు చక్రవర్తి.

"వసుంధరా! నేనో నిర్ణయాని కొచ్చాను."

"ఏమిటి?"

"ఆ నిర్ణయాన్ని మీరు మనసుతో ఆలోచించాలి. ఆచరించాలి."

"ఏమిటో చెప్పు."

"కాదనని మాటివ్వాలి..."

'ఏమిటి చక్రా పిచ్చిమాటలు. విషయం చెప్పు. మాటివ్వడం ఎందుకు? నామీద నమ్మకంలేదా?'

"ఉంది. కానీ ఆ నిర్ణయానికి కాస్త ధైర్యం కావాలి."

ఇంకెలాగో మాట్లాడినా, ఇలా ఎపుడూ మాట్లాడని చక్రవర్తి చెప్పేది ఏదో ఊహించ లేకపోయినా... నిజంగా అది ఆలోచించాల్సిందే అని అనిపించింది. ధైర్యం కావాలి అని అంటుంటే ఎపుడూ నాలో కలగని భీతిలాంటిభావం కొద్దిగా కలిగింది.

" ఏందు నువ్వు చెప్పాలనుకున్నది చెప్పు" స్థిరంగా అన్నాను.

"స్నేహానికి కోరికకు అతీతమైన మన అనుబంధాన్ని శాశ్వతంచేసుకోవాలని ఉంది నాకు. నేను పోషించగలనన్న నమ్మకంతో అంటున్నాను. మీరు మీ పిల్లల్తో, నేను నా పిల్లల్తో ఎక్కడికైనా వెళ్లిపోదాం వసుంధరా..." అన్నాడు చక్రవర్తి.

ఆమాటకి ఉద్రేకాన్ని అదుపుచేసుకోలేని నేను... అతని చెంపని ఛెళ్లుమనిపిస్తానని మాత్రం ఊహించి ఉండడు. అతనిముఖం కందిపోయింది. కళ్లు ఎర్రగా అయిపోయాయి. ఆ మరుక్షణంలోనే సజలాలైనాయి.

ఒక్కుదుటున లేచాడు. బయటకు వెళ్లిపోయే వాడే. ఒకచేత్తో అతని భుజాన్ని పట్టుకుని నా వైపు తిప్పుకుని...

'చక్రా... ఏమిటి నీ మాటలు. ఏమిటి నీ ఆలోచనలు. మనచుట్టూ సమాజం ఉంది. మరచిపోయావా? దానికి భయపడగూడదు గానీ, మనం సిగ్గుపడుతుంటే అది మనల్ని చూసి నవ్వే అవకాశం దానికి ఇవ్వగూడదు. మన బంధానికి పేరులేకపోయినా, చెడ్డపేరు మాత్రం రాగూడదు!'

అపుడు వెళ్లిపోయిన చక్రవర్తి మళ్లీ తను ఊరు వదిలి వెళ్లేపుడే వచ్చాడు.

" మీతో మాట్లాడకుండా ఉండలేని నేను ఎంత పర్వర్టెడ్‌గా తయారయ్యానో ఆరోజే అర్థం చేసుకున్నాను. వచ్చి మీతో మాట్లాడితే మళ్లీ అలాగే అయిపోతానని భయపడ్డాను. మీకోసం నేను మూడుసార్లు ట్రాన్స్‌ఫర్లు ఆపుకున్నాను. ఈసారి నాకు వైజాగ్ ట్రాన్స్‌ఫరయ్యింది. ఆ పోస్టు నుండి దాదాపుగా ట్రాన్స్‌ఫర్లు ఉండకపోవచ్చు. ఇన్నాళ్లు మీ పరిచయం గుండెలో మిమ్మల్ని నిక్షిప్తం చేసింది. మిమ్మల్ని ఎప్పటికీ మరిచిపోలేని నేను మీరుకూడా నన్నెపుడూ మరిచిపోరని ఆశించవచ్చా?..."

గొంతు పూడుకుపోవడంతో నేనైతే చెప్పలేక పోయానుగానీ, ఆగలేని కన్నీటిచుక్కమాత్రం కంటి చివరినుండి జారిపోతూ చక్రవర్తికివీడ్కోలు చెప్పింది.మా అమ్మాయి పెళ్లికి చక్రవర్తి వచ్చిన తర్వాత మళ్లీ ఇపుడే మేం కలుసుకున్నది.

* * *

పరిసరాల్ని మరచిపోయిన నేను భుజాలమీద ఏదో వెచ్చగా తగలడంతో ఈ లోకంలోకి వచ్చాను. నా భుజాలమీద శాలువా ఉంది. తల పైకెత్తి చూశాను. చక్రవర్తి!

"ఏమిటీ, ఒంటరిగా ఈ చలిగాలిలో కూర్చుని ఏం చేస్తున్నారు?"

"గతాన్ని గుర్తుచేసుకుంటున్నాను."

"అది నీకెపుడైనా గుర్తొస్తుంటుందా? "

"గుండె లోంచి అది ఆవిరై పోకుండా జాగ్రత్త తీసుకుంటున్నాను. తప్ప గుర్తు చేసుకోడానికి నేన సలు మరచిపోతే కదా?"

"కథలు, కవితలు, బొమ్మలు తగ్గిపోయి నట్టున్నాయి..."

"ఓపికా, తీరికా రెండూ లేవు. అయినా అపుడపుడూ కథలు రాస్తున్నాను."

"రాస్తూవుండు. సంపాదన, సంసారం అందరూ చేస్తారు. నీకంటూ చివరివరకూ మిగిలేది అటువంటివాటివల్ల కలిగే తృప్తిమాత్రమే."

"అందుకే పూర్తిగా మానలేదు. అయినా నన్నెపుడూ మరిచిపోని వ్యక్తిని మిగుల్చుకోగలిగిన నాకు అంతకంటే తృప్తి ఇంకా ఏం కావాలండీ?"

నాతో ఏకాంతంగా మాట్లాడే అవకాశం లభించినందుకు అతను పొందుతున్న ఆనందం అతని కళ్లల్లో ప్రతిఫలించడం నాకు స్పష్టంగా కనిపించింది. కాలం వయసునైతే తెచ్చి పడేసిందేమోగానీ కవళికల్లో ఎలాంటి మార్పునీ తీసుకు రాలేకపోయింది.

"ఇందాక సుజాత ఓ ఆల్బమ్ ఇచ్చింది పెళ్లికూతురి ఫోటో చూపించడానికి. అందులో ఖాళీగా ఉన్న లీఫ్ కనిపించింది. అందులో చిన్న డ్రాయింగ్ షీట్ వెనుక..."

నామాటింకా పూర్తి కానేలేదు చక్రవర్తి అన్నాడు..."పైకి తీసి చూశారా?" అని.

"ఆఁ... వెనక్కి తిప్పి చూసాను."

"మీకేం అర్థమైంది?"

"ముందు అర్థం కాలేదు. కాస్త పరిశీలనగా చూశాక అర్థమైంది. అపుడు గుర్తొచ్చాయి నీకు ట్రాన్సఫరై ఈ ఊరు వచ్చేసేముందు నాతో అన్నమాటలు."

చక్రవర్తి మౌనంగా ఉండిపోయాడు.

"ఇంతకూ ఇప్పటికైనా తట్టిందా మనిద్దరి నడుమా ఉన్న బంధం ఏమిటో?" అడిగాను.

"చిగురించి ఎదిగిన మనబంధం ఎప్పటికీ మోడువారగూడదని ఆశించానేగానీ, దానికి ఏం పేరు పెడదామా అనెప్పుడూ ఆలోచించలేదు. అపుడపుడూ ఆలోచించినా, నాకూ..."

ఆ మాటల మధ్యలోనే సుజాత అక్కడకు వచ్చింది. ఒక్కసారి నా వైపు చూసి ఆ తర్వాత చక్రవర్తి వైపు చూసింది.

"మా చినమావయ్యా, పిన్నీవాళ్లు ఇపుడే వచ్చారు. మిమ్మల్ని అడుగుతున్నారు, కాస్త వస్తారా?"

పదాల్లో అయితే ఎటువంటి భావమూ దొర్లలేదు గానీ, గొంతులో మాత్రం కొట్టొచ్చినట్టు వినిపించింది అదోరకమైన భావం. చక్రవర్తి నా వైపు చూసి కొద్దిగా తలదించుకున్నాడు. సుజాత వెయిట్ చేస్తుండడంతో 'మళ్లీ వస్తాను' అని చెప్పి ఆమె వెనుక వెళ్లిపోయాడు. సుజాత వచ్చినందుకు, చక్రవర్తిని తీసుకు వెళ్లినందుకు కాదుగానీ... అప్పటిలా మేమిద్దరం మాట్లాడుకుని చాలా కాలమైందని, మళ్లీ అలాంటి అవకాశం చాలా ఏళ్లకు వచ్చిందని...అయినా ఏమీ మాట్లాడుకోలేకపోయామనీ మాత్రం నా మనసు కాస్త మూలిగింది. ఏభయ్యో పడిలో ఉన్న నా మనసుకు ఇంకా ప్రతిస్పందించే ఈ గుణం ఎక్కడిది?

ఆ మర్నాడు మధ్యాహ్నం వంద కిలోమీటర్ల దూరంలో ఉన్న పెళ్లికూతురు ఇంటికి మేమందరం బస్సులో వెళ్లాం. పెళ్లి చాలా వైభవంగా జరిగింది. వధూవరుల ఈడూజోడూ నాకు నచ్చింది. పెళ్లికూతురి పేరు సృజన. ఆ అమ్మాయితో ఓ పది నిముషాలు మాట్లాడే అవకాశం కూడా కలిగింది నాకు. అపుడనిపించింది చక్రవర్తి తన కొడుకు మనస్తత్వానికి సరిపడే అమ్మాయిని వెదకడంలో చాలా శ్రద్ధ తీసుకున్నాడని, కృతకృతుడయ్యాడని.

పెళ్లి అయిపోయిన తర్వాత ఆ ఊరినుండే మాఊరు వెళ్లిపోవడానికి ప్రయాణమయ్యాను.ఆ ఊరి స్టేషన్లో నేనెక్కాల్సిన రైలాగుతుంది. వీలు చేసుకుని స్టేషనుకు వచ్చాడు చక్రవర్తి.

సంసారం, సమస్యలు, ఆరాటం, జీవితానికి అవసరమైనదేదో లోపించిందన్న అసంతృప్తి స్థానంలో ఎంతో సంతృప్తి భర్తీ అయ్యింది ఈ రెండ్రోజుల్లో. రైలొచ్చింది. కిటికీ పక్కసీటు దొరికింది. చక్రవర్తి కిటికీ దగ్గర ఫ్లాట్‌ఫాంమీద నిల్చున్నాడు.

'వెళ్లాక మళ్లీ మామూలే జీవితం. ఈ రెండు రోజులఆనందం నాతో చాలాకాలం ఉంటుంది.' అన్నాను.

ఏదో అనబోయిన చక్రవర్తికి మరేదో గుర్తొచ్చినట్లుంది.

"అన్నట్టు మీకు చెప్పడమే మరచిపోయాను. మనం పెళ్లిళ్లయిన తర్వాత మానసికంగా కలుసుకున్నాం. పెళ్లిళ్లు కాకపోయి ఉంటే మన మధ్య బంధానికి ప్రేమ అనో, ఆరాధన అనో పేరు పెట్టుకునే వాళ్లమేమో. కేవలం పెళ్లిళ్లు అయిపోయాయి కాబట్టే ఆ బంధానికి ఏం పేరు పెట్టుకోవాలో తెలుసుకోలేకపోయాం. మన బంధాన్ని వక్రంగా ఆలోచించే వాళ్లే దానికి సరియైన పేరు పెట్టారు వసుంధరా!"

"ఎవరు? ఏంపేరు పెట్టారు?" ఉత్సుకతగా అడిగాను.

"సుజాత... మొన్న రాత్రి మనం డాబా మీద మాట్లాడుకుంటుండగా ఎవరోబంధువులు వచ్చారని నన్ను పిలవడానికి వచ్చింది చూడండీ. అపుడు నేను సుజాత వెంట వెళ్లిపోయానుకదా... డాబా మెట్లు దిగాక ఆగి నన్ను హెచ్చరిస్తున్నట్లుగా ఓ మాట అంది..."

"ఏమంది?"

"ఇపుడు మనింట్లో పెళ్లి జరుగుతుంది. పిలిచాం కాబట్టి బంధువుల్ని జాగ్రత్తగా చూసుకోవాల్సిన బాధ్యత మనకుంది. ఎపుడూ ఉండే 'ఆత్మ బంధువుల్ని' ఎపుడైనా చూసుకోవచ్చుగానీ... వచ్చిన బంధువుల సంగతి చూడండి ముందు-అని అంది. ఇప్పటికైనా తెలిసిందా వసుంధరా మనిద్దరి నడుమా ఉన్నబంధం ఏమిటో? మనది ఆత్మబంధం... మనం పరస్పరం ఆత్మ బంధువులం!"

దశాబ్దాలుగా చేసిన కృషి శరీరం మట్టిలో కలవకముందే కళ్లెదురుగా ఫలించి కనిపించినంత ఆనందం పొంగింది చక్రవర్తి గొంతులో. నాలోనూ అదే ఆనందం. ఆ ఆనందంలో ఏదో మాట్లాడదామనుకున్నానుగానీ... అపుడే రైలు కదిలింది.

"మళ్లీ ఎపుడో మనం కలిసేది?.. మాట్లాడు...కోనేది?"

చక్రవర్తి గొంతులో మార్పు వచ్చింది. ఆమార్పు నా మనసుని తాకి నేనేదో అందామనే అనుకున్నాను. కానీ మా మధ్య దూరం పెరిగిపోతోంది రైలు వేగాన్నందుకోవడం వల్ల..

